శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు



శ్రీశైలంలో గదుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మల్లికార్జునస్వామిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ గురువారం దర్శించుకున్నారు. స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన వెలమల గదుల ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ



కిట్లు అందుకున్న కార్మికులు, ఎస్ఎఫ్ఏలతో కార్పొరేటర్ శిరీష

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణ ఎంత ముఖ్యమో మీ ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేటర్ శిరీష అన్నారు. జీహెచ్‌ఎంసీ సరఫరా చేసిన వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను గురువారం బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏలు నీలం చిరంజీవి, నిజాంపేట్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పార్థిబస్తీలో త్వరలో రోడ్డు పనులు ప్రారంభిస్తాం

- ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్

కూకట్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): పార్థినగర్ (పిట్టలబస్తీ)లో రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామని, ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయిందని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ అన్నారు. గురువారం ఆయన జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పార్థినగర్‌లో బస్తీబాట నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని సమస్యలను వివరించారు. కొంతభాగం డ్రైనేజీ పైప్‌లైన్ వేసి, తర్వాత రోడ్డు పనులు కూడా పూర్తి చేయాలని కోరారు. కాలనీలోని జిమ్‌లో వ్యాయామ పరికరాలను సమకూర్చాలని యువకులు విజ్ఞప్తి చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, రోడ్డు పనుల కోసం ఇప్పటికే నిధులు మంజూరయ్యాయని, జలమండలి అధికారులతో మాట్లాడి యూజీడీ పైప్‌లైన్ పనులు త్వరగా పూర్తి చేయించి, వెంటనే రోడ్డు పనులు కూడా పూర్తి చేయిస్తామని కాలనీవాసులకు చెప్పారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాధాకృష్ణ, సూపర్‌వైజర్ సాయి, స్వామి, నాయకులు బబ్లూ, జయమ్మ, గణేశ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

తుది దశకు రామారావునగర్ నాలా పనులు



రామారావు నగర్‌లో నాలా పనులను పరిశీలిస్తున్న కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు నాగుల సత్యం, అధికారులు

అల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ రామారావునగర్‌లో నాలా నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని కాలనీ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షుడు నాగుల సత్యం అన్నారు. నాలా పనులను గురువారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ, సుదీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్న నాలా నిర్మాణానికి సహకరించిన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, అల్లాపూర్ కార్పొరేటర్ సబీహ బేగం, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కిలో మీటరు కన్నా ఎక్కువ పొడవైన ఈ నాలా నిర్మాణ పనులను మూడేళ్లుగా అంచెలంచెలుగా చేసుకుంటూ వస్తున్నారని, మరో 100 మీటర్ల దూరం మాత్రమే నిర్మించాల్సి ఉందన్నారు. అది కూడా పూర్తైతే రామారావునగర్, స్నేహపురి కాలనీ, కబీర్ నగర్ కాలనీలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 39, వంకాయ 23, బెండ 50, పచ్చిమిర్చి 50, బజ్జీమిర్చి 55, కాకర 35, బీర 45, క్యాబేజీ 15, బీన్స్ 75, క్యారెట్ 35, గోబీపువ్వు 20, దొండ 35, చిక్కుడు 55, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 23, క్యాప్సికాం 50, ఆలుగడ్డ 23, కీర 23, కంద 45, ఉల్లిగడ్డ 24, చామగడ్డ 28, ముల్లంగి 6-8, చిలగడ దుంప 35, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, దోసకాయ 15, సొరకాయ 20, పొట్లకాయ 18, గుమ్మడికాయ 30, మునగ కాయలు 5-6, పచ్చిబఠాణీ 40, ఎండుమిర్చి 160, అల్లం 100, వెల్లుల్లి 160, చింతపండు 160, పండు మిర్చి 80,. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

సర్వే నం.18లో వరద కాలువ నిర్మాణ పనులు ప్రారంభం



కాలువ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ సర్వే నం.18లో వరద నీటి కాలువ నిర్మాణ పనులను కార్పొరేటర్ సబీహ బేగం గురువారం ప్రారంభించారు. వర్షపు నీటి సమస్యను పరిష్కరించేందుకు న్యూ అల్లాపూర్ క్యూబా మసీదు నుంచి సర్వే నం.18 వరకు రూ.కోటి 28 లక్షల వ్యయంతో ఈ కాలువను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సబీహ బేగం మాట్లాడుతూ, ఏటా వర్షాకాలంలో న్యూ అల్లాపూర్, పద్మావతి కాలనీ, జ్యోతి నగర్ కాలనీల్లో వర్షం నీరు నిలవటం, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరడం వంటి సమస్యలు వస్తున్నాయన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులు పూర్తయితే ఆయా కాలనీల్లో వరద నీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ కో-ఆర్డినేటర్ వీరారెడ్డి, అబ్దుల్ రహీం, సయ్యద్ నసీర్, ఇస్మాయిల్, చాంద్, ఉస్మాన్, కరీం, మోయిన్, మోయిజ్, నూర్ ఖాన్, జిలానీ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల మంజూరీలో జాప్యం

- ఎంక్వైరీ జీహెచ్‌ఎంసీకి అప్పగించే యోచన
- ఆర్‌పీల ఇంటింటి సర్వే తర్వాతనే అప్రూవల్

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇప్పటి వరకు మంజూరైన కార్డులకు గత నెలలోనే మూడు నెలల రేషన్ తీసుకున్న వారికి ఏమి ఇబ్బంది లేదు. ఆ తర్వాత నుంచి కొత్త కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్న వారు మాత్రం మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇప్పటి వరకు సివిల్ సప్లై, తహసీల్దార్ కార్యాలయం నుంచి జరిగిన దరఖాస్తుల పరిశీలన కాస్త.. తాజాగా జీహెచ్‌ఎంసీకి అప్పగించడంతో కొత్త కార్డుల మంజూరు ప్రక్రియలో జాప్యం జరగనుంది.

జీహెచ్‌ఎంసీలో నాలుగు సర్కిల్స్..

బాలానగర్ సివిల్ సప్లై పరిధిలో జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్స్ ఉన్నాయి. ఇప్పటికే 29,600 దరఖాస్తులు రాగా, ప్రతిరోజూ 75-100 వరకు దరఖాస్తులు వస్తున్నాయి. దీంతో ఉన్న వాటిని ఎంక్వైరీ చేసి అప్రూవల్ చేయడానికి సివిల్ సప్లై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. అర్హులను ఎంపిక చేసి మంజూరు చేయడంలో తగిన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తు పెట్టుకున్న వారందరి ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి అప్రూవల్ ఇచ్చే పరిస్థితి కన్పించడం లేదు. ఇక్కడి సమస్యను జీహెచ్‌ఎంసీ దృష్టికి తీసుకెళ్లారు. యూసీడీ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్) విభాగంలో ఉన్న ఆర్‌పీ (రిసోర్స్ పర్సన్)లకు స్థానిక ప్రజల పరిస్థితులు బాగా తెలిసి ఉంటుందని అంచనాకు వచ్చారు. దీంతో మహిళల ఆర్థిక పరిస్థితులను అంచనా వేసే ఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించేందుకు సివిల్‌సప్లై అధికారులు ఇప్పటికే సంబంధిత సర్కిల్స్ డీసీలకు విషయం చేరవేశారు. ఎంతమంది అవసరం ఉంది. బాగా పనిచేసే ఆర్‌పీలను సివిల్‌సప్లై కార్యాలయానికి అటాచ్ చేయాలని యోచిస్తున్నారు.



సివిల్ సప్లై కార్యాలయంలో దరఖాస్తులు ఇచ్చేందుకు పోటీపడుతున్న జనం

శిక్షణ ఇచ్చి సర్వే బాధ్యతలు అప్పగిస్తాం

జీహెచ్‌ఎంసీలో ఉన్న ఆర్‌పీల ద్వారా సర్వే చేయించడానికి తగిన సిబ్బంది అవసరం ఉందని సంబంధిత డిప్యూటీ కమిషనర్లకు నివేదించాం. రెండు, మూడు రోజుల్లో శిక్షణ ఇచ్చి ఇంటింటి సర్వే ప్రారంభిస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు మంజూరు చేస్తాం. దళారులను నమ్మి మోసపోవద్దు. ఎటువంటి సందేహం ఉన్నా బాలానగర్ ఫిరోజిగూడలోని సివిల్ సప్లై కార్యాలయంలో సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు.

- కల్యాణ్, ఏసీఎస్‌వో బాలానగర్ సర్కిల్

రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

రేషన్‌కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఉన్న కార్డుల్లో సభ్యుల చేర్పు, తీసేయడం అనేది సివిల్ సప్లై అధికారులు చేస్తున్నారు. మీ సేవలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆ కాగితాలను సివిల్ సప్లై కార్యాలయంలో అందజేయాలి.

వసంతనగర్‌లో ఉడ్ చిప్పర్ యంత్రం ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): చెట్ల కొమ్మల తొలగింపు కోసం వసంతనగర్‌లో ఉడ్ చిప్పర్ యంత్రాన్ని గురువారం డీసీ ఇస్లావత్ సేవాతో కలిసి కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, ఈ యంత్రం ద్వారా చెట్ల కొమ్మలను చిప్పింగ్ చేయడం వల్ల త్వరగా కంపోస్టు ఎరువుగా తయారు చేసి తిరిగి మొక్కలకు ఉపయోగించవచ్చన్నారు. సొసైటీ సొంత డబ్బులతో యంత్రాన్ని సమకూర్చుకోవడం అభినందనీయమన్నారు. ఇలాంటి యంత్రాలను జీహెచ్‌ఎంసీ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ డీసీకి సూచించారు. ఇక్కడ వచ్చే ఫలితాల మేరకు మిగతా చోట్ల అమలు చేస్తామని సంబంధిత అధికారులు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూబీడీ సర్కిల్ మేనేజర్ విజయారాణి, కేపీహెచ్‌బీ హార్టికల్చర్ అసిస్టెంట్ విజయశ్రీ, వసంతనగర్ అధ్యక్షుడు యర్రా నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, నరసయ్య, వర్మ, రాజు పాల్గొన్నారు.



ఉడ్ చిప్పర్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, డీసీ ఇస్లావత్ సేవా తదితరులు

బాక్స్ డ్రైనేజీ నిర్మాణంతోనే వరద నీటి సమస్యకు పరిష్కారం

కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

కూకట్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): హస్మత్‌పేటలో బాక్స్ డ్రైనేజీ నిర్మించి వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కరం చూపుతామని ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ అన్నారు. గురువారం ఆయన హస్మత్‌పేట, మానససరోవర్ వెనుకవైపు ఉన్న హనుమాన్‌నగర్‌ల్లో కాలనీవాసులు, జీహెచ్‌ఎంసీ అధికారులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. హస్మత్‌పేటలో వర్షాకాలంలో నాలా నీరు ఇళ్లలోకి చేరుతోందని, హనుమాన్‌నగర్‌లో వర్షంనీరు బయటకు వెళ్లేదారి లేక రోడ్డు జలమయమౌతోందని, పలుచోట్ల చెత్తకుప్పలు తీయడం లేదని కాలనీవాసులు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. కార్పొరేటర్ వెంటనే జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడి నాలా నీటి సమస్య పరిష్కారానికి బాక్స్ డ్రైనేజీని నిర్మించాలనీ కోరారు. హనుమాన్‌నగర్‌లో వరదనీరు బయటకు వెళ్లేలా పైప్‌లైన్ వేయాలని సూచించారు. చెత్తకుప్పలు వెంటనే తొలగించాలని పారిశుధ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, నాయకులు నర్సింగరావు, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి పాల్గొన్నారు.



హస్మత్‌పేటలో బస్తీవాసుల సమస్యలను తెలుసుకుంటున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

పరిగికి తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

పరిగిలో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తలపెట్టిన 'జనహిత' పాదయాత్రకు మూసాపేటలోని పార్టీ కార్యాలయం నుంచి టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జి బండి రమేష్ ఆధ్వర్యంలో తరలివెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

- కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి)



ఓటర్ల సవరణ ప్రక్రియకు సహకరించండి

- శేరిలింగంపల్లి ఈవో ప్రశాంతి



సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

గచ్చిబౌలి, జూలై 31(ఆంధ్రజ్యోతి):శేరిలింగంపల్లిలో ఓటర్ల సవరణ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని శేరిలింగంపల్లి ఈవో ప్రశాంతి కోరారు. గురువారం తన ఛాంబర్‌లో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీలు ప్రతిబూత్ పరిధిలో పనిచేసేందుకు సభ్యున్ని కేటాయించాలని సూచించారు. కొత్త ఓటరు జాబితా తయారీలో తమ సిబ్బంది నిమగ్నమయ్యారని, మృతిచెందిన వారి తొలగింపు, కొత్తవారి చేర్పులు, తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో మరిన్ని బూత్‌లు పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.



జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ తనిఖీ

హైదరాబాద్ సిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్‌లోని వివిధ ప్రాంతాల్లో వర్షాకాల పారిశుధ్య ప్రత్యేక కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట కావూరిహిల్స్‌లో తనిఖీ చేపట్టి కార్మికులతో మాట్లాడారు. కాలనీల్లో పరిశుభ్రత పనులు పటిష్ఠంగా చేపట్టాలని సూచించారు. అనంతరం పటాన్‌చెరును సందర్శించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్‌రావు, డిప్యూటీ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

మియాపూర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. మియాపూర్ డివిజన్ పరిధి గాయత్రి ఎన్‌క్లేవ్ నుంచి బొల్లారం చౌరస్తా మెయిన్‌రోడ్డు వరకు రూ. కోటీ 50లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే వరద నీటి కాలువ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు



వరదనీటి కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ



కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్ చంద్ర, వైభవ్ తదితరులు

ఉద్యోగుల సేవలు అభినందనీయం

- ఈపీఎఫ్ రీజినల్ కమిషనర్ రామచంద్ర

కూకట్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాలం పాటు పనిచేసిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని ఈపీఎఫ్ కూకట్‌పల్లి రీజినల్ కార్యాలయం కమిషనర్ (1) బి.రాజేష్ చంద్ర అన్నారు. కార్యాలయ రీజినల్ పీఎఫ్ కమిషనర్ (2) జె.శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ రవీంద్రనాథ్, సీనియర్ అసిస్టెంట్ ఎంఎస్ చక్రవర్తి గురువారం ఉద్యోగ విరమణ చేశారు. కార్యక్రమంలో రాజేష్ చంద్రతో పాటు రీజినల్ కమిషనర్ (2) వైభవ్, అసిస్టెంట్ కమిషనర్లు వినీత్ కుమార్, బబుల్‌నాథ్ నాయక్, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వాచ్‌మెన్ దంపతులకు అపార్ట్‌మెంట్ వాసుల సన్మానం



నాగభూషణం దంపతులను సన్మానిస్తున్న జేపీకే అపార్ట్‌మెంట్ వాసులు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఆరోఫేజ్ జేపీకే అపార్ట్‌మెంట్‌లో 20 ఏళ్లుగా పనిచేస్తున్న వాచ్‌మెన్ మోతె నాగభూషణం గురువారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా వాచ్‌మెన్ దంపతులకు అపార్ట్‌మెంట్ వాసులు కొత్తదుస్తులు పెట్టి, పూలమాల వేసి, శాలువాతో సత్కరించారు. నీతి నిజాయతీతో పనిచేస్తూ అపార్ట్‌మెంట్ వాసులతో ఒక కుటుంబ సభ్యుడిగా మెలిగారని కొనియాడారు. ఎందరో వాచ్‌మెన్‌లకు మీరు ఆదర్శమన్నారు. మరింత మెరుగైన జీవితం గడపాలని ఆకాంక్షించారు. తమకు పనిచేయాలని ఉన్నప్పటికీ, ఇంజనీరింగ్ చదివి ఉద్యోగాలు చేస్తున్న తమ ఇద్దరి పిల్లల విజ్ఞప్తి మేరకు తాము వాచ్‌మెన్ ఉద్యోగం నుంచి తప్పుకుంటున్నామన్నారు. అపార్ట్‌మెంట్‌వాసులు తమపై చూపిన ప్రేమ, ఆప్యాయతకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

అంబీర్ చెరువులో చెత్త వేసిన వారికి జరిమానా



అంబీర్ చెరువులో చెత్తవేసిన వారికి జరిమానా విధిస్తున్న శానిటేషన్ విభాగం అధికారులు

హైదర్‌నగర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అంబీర్ చెరువులో చెత్త వేస్తున్న 10మందికి మొత్తం రూ.3,060 జరిమానా వేసినట్లు జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు తెలిపారు. ఇళ్లలో పోగైన చెత్తను కొందరు ఆఫీసులకు వెళ్తూ తీసుకొచ్చి అంబీర్ చెరువులో పడేస్తున్నారు. దీనికి చెక్ పెట్టేందుకు జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు గురువారం చెరువు వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెరువులో చెత్తవేస్తున్న వారిలో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున, మరో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.112 చొప్పున జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. దీంతో చెరువు సమీపంలోని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

కారులో వచ్చి.. చైన్ స్నాచింగ్

హైదర్‌నగర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): పాల ప్యాకెట్ కోసం షాప్‌కు వెళ్తున్న వృద్ధురాలిని అడ్రస్ అడుగుతున్నట్లు నటించి ఆమె మెడలోంచి చైన్ లాక్కెళ్లిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు, పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లో భువన విజయం గ్రౌండ్ సమీపంలోని ఎంఐజీ 664లో నివాసం ఉండే చిత శ్యామల గురువారం ఉదయం 6.30గంటలకు పాల ప్యాకెట్ తెచ్చేందుకు షాప్‌కు నడిచి వెళ్తుంది. వెనుక నుంచి కారులో వచ్చిన వ్యక్తులు ఆమెను అడ్రస్ అడుగగా తెలియదని చెప్పారు. ఓ వ్యక్తి కారుదిగి ఆమె వద్దకి వెళ్లి పేపర్ చూపిస్తూ అడ్రస్ అడిగినట్లు నటిస్తూ మెడలోని చైన్ లాక్కెబోయాడు. ఆమె ప్రతిఘటించడంతో చైన్‌లో కొంతభాగం ఆమె చెతిలో ఉండిపోగా మిగతా భాగాన్ని తీసుకుని దుండగుడు కారులో పరారయ్యాడు. బాధితురాలు వెంటనే కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తన 5తులాల బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి లాక్కెళ్లాడని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



బాధితురాలు శ్యామల



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్‌కుమార్

వరదనీటి పైప్‌లైన్ పనుల పరిశీలన

కుత్బుల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ చంద్రానగర్, శివనగర్‌ల్లో వరదనీటితో నిత్యం ట్రాఫిక్ సమస్య ఎదురవుతోంది. ఈ సమస్య పరిష్కారం కోసం సీఐ శ్రీనివాస్ హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ప్రణాళిక రూపొందించారు. ఈ క్రమంలో నాలుగు రోజులుగా వరద నీటి తరలింపు పనులు జరుగుతున్నాయి. ఈ పనులను గురువారం మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్‌కుమార్ సీఐ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. త్వరితగతిన పనులను పూర్తి చేసి రాకపోకలకు అంతరాయం కలుగకుండా చూడాలని అధికారులను, కాంట్రాక్టర్లను డీసీపీ కోరారు.

శిథిలమైన మ్యాన్‌హోల్.. పొంచి ఉన్న ప్రమాదం


రోడ్డు మధ్యలో శిథిలమైన మ్యాన్‌హోల్

కుత్బుల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పద్మానగర్ ఫేజ్-2 గీతం స్కూల్ వెనుక రోడ్డులో డ్రైనేజీ మ్యాన్‌హోల్ శిథిలమైంది. ధ్వంసమైన ఈ మ్యాన్‌హోల్‌లో వాహనదారులు పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందని, వెంటనే మరమ్మతులు చేయించాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.


కార్మికులకు కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి

పారిశుధ్య కార్మికులకు రక్షణ కిట్ల పంపిణీ

పేట్‌బషీరాబాద్, జూలై 31ఆంధ్రజ్యోతి) :ప్రజలు వ్యాధుల బారిన పడకుండా కాలనీలను నిత్యం పరిశుభ్రంగా ఉంచే పారిశుధ్య కార్మికులను ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జీడిమెట్ల కార్పొరేటర్ తారా చంద్రారెడ్డి అన్నారు. కుత్బుల్లాపూర్ గ్రామంలోని బీజేపీ కార్యాలయంలో జీహెచ్ఎంసీ అందిస్తున్న వ్యక్తిగత రక్షణ పరికరాలను ఆమె పారిశుధ్య కార్మికులకు గురువారం పంపిణీ చేశారు. విధులు నిర్వహించే సమయంలో కార్మికులు ప్రభుత్వం అందజేస్తున్న వ్యక్తిగత రక్షణ కిట్లను తప్పని సరిగా వినియోగించాలన్నారు.. కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యాదర్శి చెరుకుపల్లి భరత్‌సింహా రెడ్డి ,ఆరోగ్య అధికారిణి కవిత, పారిశుధ్య సిబ్బంది, డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి



ప్రజల ఆరోగ్యంగా ఉండేందుకు శ్రమించే పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పురపాలక సంఘం ప్రత్యేక అధికారి చంద్రమోహన్ అన్నారు. కొంపల్లి పురపాలక సంఘంలో పని చేస్తున్న కార్మికులకు కమిషనర్ ఎం.కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం సబ్బులు, దుస్తులు, బూట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈఈ తిరుపతి, ఆర్ఐ రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.
-పేట్‌బషీరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి):


క్రేన్ సహాయంతో కారును పక్కకు తీస్తున్న ట్రాఫిక్ పోలీసులు

వ్యక్తిని తప్పించబోయి.. ఫ్లైఓవర్‌ను ఢీకొని!

పేట్ బషీరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న వ్యక్తిని తప్పించబోయిన కారు అదుపుతప్పి ఫ్లైఓవర్‌ను ఢీకొట్టింది. వివరాలు.. గురువారం మేడ్చల్ నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న కారు (కేఏ51ఎంయూ5227) కొంపల్లి బ్రిడ్జి సమీపంలోని జీవీకే ఈఎంఆర్ఐ వద్ద రోడ్డు దాటుతున్న వ్యక్తిని తప్పించబోయింది. అతివేగంగా ఉండటంతో అదుపు ఫ్లైఓవర్ సపోర్ట్ బ్రిడ్జిని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో కారులో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు. ఈ ఘటనలో ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. ప్రమాదం కారణంగా ఆ మార్గంలో ట్రాఫిక్ జామైంది. సమాచారం అందుకున్న అల్వాల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, కారును క్రేన్ సహాయంతో రోడ్డు పక్కన పెట్టించి ట్రాఫిక్ సాఫీగా వెళ్లేలా చేశారు.

21వ సారి తిరుపతికి పాదయాత్ర



పటాన్‌చెరువు నుంచి తిరుపతికి 20 ఏళ్లుగా ప్రతి సంవత్సరం పాదయాత్ర చేస్తున్న సీసల రాజుముదిరాజు 21వ సారి పాదయాత్రకు బయలుదేరారు. రాజుముదిరాజును శంషాబాద్ మండ లం, తిమ్మాపూర్ వద్ద జాతీయ మత్స్య కో- ఆపరేటీవ్ సంస్థ చైర్మన్ చిన్నంగి వెంకటేశం ముదిరాజ్ శాలువాతో సత్కరించి, సన్మానించి సాంఘీభావం తెలిపారు. చిన్నంగితో పాటు కోకాపేట్ గడ్డ కుమార్ ఉన్నారు. - దుండిగల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) :

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

గాజులరామారం, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటన సూరారం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ సుధీర్‌కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం హనుమాన్‌నగర్‌కు చెందిన గోపాల్, రమణమ్మ దంపతులు బుధవారం ఉదయం ఎవరి పనిపై వారు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లారు. తాళం చెవి తలుపు పక్కనే ఉన్న సంచిలో వేసి వెళ్లారు. సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చే సరికి తలుపు తాళం వేసి ఉంది. తాళం తీసి లోపలకి వెళ్లి చూడగా గదిలోని బీరువా తెరిచి ఉంది. అందులోని దుస్తులు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో పెట్టిన ఆరున్నర తులాల బంగారం , పదిన్నర తులాల వెండి కనిపించలేదు. దీంతో గురువారం సూరారం కుటుంబ సభ్యులు సూరారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ చోరీ తెలిసిన వారే చేశారా? లేదా బయట వ్యక్తులు ఎవరైనా చేశారా అనే కోణంలో సీసీ కెమెరాలను చూస్తున్నారు.

డ్రైనేజీ లీకేజీలకు అడ్డుకట్టేదీ?

- జనాభాకు అనుగుణంగా అభివృద్ధి కాని డ్రైనేజీ వ్యవస్థ
- పద్మానగర్‌లో నిత్యం రోడ్లను ముంచెత్తున్న మురుగు
- దుర్వాసన కాలనీవాసుల అవస్థలు


పద్మానగర్‌లో లీకేజీ అవుతున్న మ్యాన్‌హోల్


పద్మానగర్ నుంచి వాజ్‌పాయినగర్ వెళ్లే రోడ్డులో లీకేజీలు


తెలంగాణ తల్లి విగ్రహం వద్ద రోడ్డంతా పారుతున్న మురుగునీరు


ఇంటి ముందు పేరుకున్న నల్లటి మట్టిని తొలగిస్తున్న యజమాని

కుత్బుల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లో మురుగునీటి లీకేజీలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ నీటితో ముక్కుపుటాలు అదిరేలా దుర్వాసన వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా పద్మానగర్ రింగురోడ్డుకు నాలుగు వైపులా భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్లను అప్పటి జనాభా, ఇళ్ల నిర్మాణాలకు అనుగుణంగా వేశారు. అయితే అనుమతులు తీసుకున్న వాటికన్నా అదనపు అంతస్తులను వేయడం, జనాభా పెరగడంతో పైప్‌లైన్ల సామర్థ్యం సరిపోవడంలేదు. రింగురోడ్డుకు దక్షిణం వైపు గల రోడ్డు, తెలంగాణ తల్లి విగ్రహం వైపు వెళ్లే రోడ్డులో ప్రతిరోజూ లీకేజీలు జరుగుతున్నాయి.

- మురుగునీటితో పాటు వచ్చే నల్లటి మట్టితో తాము ఇళ్లలోకి వెళ్లలేక పోతున్నామని, దుకాణాల ముందు నల్లటి మట్టి కుప్పలతో అసహ్యం వేస్తోందని పలువురు చెప్తున్నారు. ప్రతి రోజూ తమ ఇళ్ల ముందు పోగుపడ్డ నల్లమట్టిని తొలగించుకోవాల్సి వస్తోందని కొందరు వాపోతున్నారు. సంవత్సరాలుగా ఈ సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడంలేదని, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలకు శాశ్వత పరిష్కారం చూపాలని పద్మానగర్ వాసులు కోరుతున్నారు. అదే విధంగా బాపూనగర్ వీకర్ సెక్షన్ కాలనీ రోడ్ నెంబర్ - 5లో నిత్యం లీకేజీలు జరుగుతున్నాయని, సమస్యను పరిష్కరించాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

మొక్కలను నాటి స్వచ్ఛమైన గాలిని అందిద్దాం

- ఎమ్మెల్యే కేపీ వివేకానంద్


మొక్కలు నాటిన ఎమ్మెల్యే వివేకానంద్, కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్, అధికారులు

పేట్‌బషీరాబాద్, జూలై 31ఆంధ్రజ్యోతి): మొక్కలను నాటి వాటిని రక్షించి, భావితరాలకు స్వచ్ఛమై గాలిని అందజేదాద్దమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్ ఏపీహెచ్‌బీ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు గురువారం వనమహోత్సవాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ విజయ్ శేఖర్‌గౌడ్, అధికారులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొక్కలను నాటడం ఎంత బాధ్యతగా తీసుకుంటామో, అదే విధంగా వాటిని సంరక్షించాలని అన్నారు. విద్యుత్ వైర్ల కింద కాకుండా ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాల్లో మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహ, ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ రఘువీరారెడ్డి, హార్టికల్చర్ యూబీడీ దివ్య, బాలానగర్ సీఐ నర్సింహరాజు, కాలనీ వాసులు సాయికిరణ్, భాషా, జగన్, రత్తయ్య, రమణయ్య, ఓంప్రకాష్, బీఆర్ఎస్ నాయకులు శంకరయ్య, సుధాకర్, ఓంకార్‌రెడ్డి, కార్తీక్‌గౌడ్, సతీష్, బాలు, అల్లాఉద్దీన్ పాల్గొన్నారు.

'బాచుపల్లిలో కబ్జాలను అడ్డుకోండి'


తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రమణి

దుండిగల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : బాచుపల్లి మండలం, బాచుపల్లి గ్రామంలోని సర్వే నంబరు 212లోని ప్రభుత్వ భూమిని ఆ క్రమించుకొని 4 షెడ్లు అక్రమంగా నిర్మించారని, వాటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ స్పోర్క్స్ పర్సన్ మాల్యాల రమణి బాచుపల్లి తహసీల్దార్ పూల్‌సింగ్‌కు గురువారం ఫిర్యాదు చేశారు. కోట్లాది రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను పక్కనే ఉన్న ప్రైవేట్ భూముల వారు కబళించి షెడ్డులు కూడా వే సుకుంటు న్నారని, ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించి కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను రమణి కోరారు.



కార్యక్రమంలో పాల్గొన్న రాజేష్ చంద్ర, వైభవ్ తదితరులు

ఉద్యోగుల సేవలు అభినందనీయం

- ఈపీఎఫ్ రీజినల్ కమిషనర్ రామచంద్ర

కూకట్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): సుదీర్ఘకాలం పాటు పని చేసిన ఉద్యోగుల సేవలు అభినందనీయమని ఈపీఎఫ్ కూకట్‌పల్లి రీజినల్ కార్యాలయం కమిషనర్ (1) బి.రాజేష్ చంద్ర అన్నారు. కార్యాలయ రీజినల్ పీఎఫ్ కమిషనర్ (2) జె.శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ రవీంద్రనాథ్, సీనియర్ అసిస్టెంట్ ఎంఎస్ చక్రవర్తి గురువారం ఉద్యోగ విరమణ చేశారు. కార్యక్రమంలో రాజేష్ చంద్రతో పాటు రీజినల్ కమిషనర్ (2) వైభవ్, అసిస్టెంట్ కమిషనర్లు వినీత్ కుమార్, బబుల్‌నాథ్ నాయక్, కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

షాపూర్‌నగర్ నుంచి ఐడీపీఎల్ వరకు ట్రాఫిక్‌జామ్

- గంట సేపు నిలిచిపోయిన వాహనాల రాకపోకలు
- సమస్యను పరిష్కరించిన ట్రాఫిక్ పోలీసులు


కుత్బుల్లాపూర్ చౌరస్తా సిగ్నల్ వద్ద ట్రాఫిక్‌లో చిక్కుకున్న వాహనాలు

దుండిగల్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : షాపూర్‌నగర్ ఉషోదయ టవర్స్ నుంచి చింతల్, గణేష్‌నగర్, ఐడీపీఎల్ వాటర్ ట్యాంక్ వరకు గురువారం సాయంత్రం 4 గంటలకు వాహనాల రాకపోకలకు తీవ్రంగా అంతరాయం ఏర్పడింది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో ఏమైందో అర్థం కాక వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇటు జీడిమెట్ల, అటు బాలానగర్ ట్రాఫిక్ పోలీసులు గంట సేపు శ్రమించి ట్రాఫిక్ సమస్యను క్లియర్ చేశారు. దీంతో వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. చింతల్ నుంచి భారీగా పైప్‌లైన్ వేసే పనులు జరుగుతున్నందున వాహనాల దారి మళ్లింపు నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడినట్లు పోలీసులు తెలిపారు.

రేషన్ కార్డుల మంజూరీలో జాప్యం

- ఎంక్వైరీ జీహెచ్ఎంసీకి అప్పగించే యోచన
- ఆర్‌పీల ఇంటింటి సర్వే తర్వాతనే అప్రూవల్


సివిల్ సప్లై కార్యాలయంలో దరఖాస్తులు ఇచ్చేందుకు పోటీపడుతున్న జనం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న వారు మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇప్పటి వరకు మంజూరైన కార్డులకు గత నెలలోనే మూడు నెలల రేషన్ తీసుకున్న వారికి ఏమి ఇబ్బంది లేదు. ఆ తర్వాత నుంచి కొత్త కార్డుల కోసం దరఖాస్తు పెట్టుకున్న వారు మాత్రం మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఇప్పటి వరకు సివిల్ సప్లై , తహసీల్దార్ కార్యాలయం నుంచి జరిగిన దరఖాస్తుల పరిశీలన కాస్త.. తాజాగా జీహెచ్ఎంసీకి అప్పగించడంతో కొత్త కార్డుల మంజూరు ప్రక్రియలో జాప్యం జరగనుంది.

జీహెచ్ఎంసీలో నాలుగు సర్కిల్స్..

బాలానగర్ సివిల్ సప్లై పరిధిలో జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి, మూసాపేట్, కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిల్స్ ఉన్నాయి. ఇప్పటికే 29,600 దరఖాస్తులు రాగా, ప్రతిరోజూ 75-100 వరకు దరఖాస్తులు వస్తున్నాయి. దీంతో ఉన్న వాటిని ఎంక్వైరీ చేసి అప్రూవల్ చేయడానికి సివిల్ సప్లై అధికారులు తర్జన భర్జన పడుతున్నారు. అర్హులను ఎంపిక చేసి మంజూరు చేయడంలో తగిన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు దరఖాస్తు పెట్టుకున్న వారందరి ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించి అప్రూవల్ ఇచ్చే పరిస్థితి కన్పించడం లేదు. ఇక్కడి సమస్యను జీహెచ్ఎంసీ దృష్టికి తీసుకెళ్లారు. యూసీడీ (అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మంట్) విభాగంలో ఉన్న ఆర్‌పీ (రిసోర్స్ పర్సన్)లకు స్థానిక ప్రజల పరిస్థితులు బాగా తెలిసి ఉంటుందని అంచనాకు వచ్చారు. దీంతో మహిళల ఆర్థిక పరిస్థితులను అంచనా వేసే ఆర్‌పీలకు బాధ్యతలు అప్పగించేందుకు సివిల్ సప్లై అధికారులు ఇప్పటికే సంబంధిత సర్కిల్స్ డీసీలకు విషయం చేరవేశారు. ఎంతమంది అవసరం ఉంది. బాగా పనిచేసే ఆర్‌పీలను సివిల్ సప్లై కార్యాలయానికి అటాచ్ చేయాలని యోచిస్తున్నారు.

రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ

రేషన్‌కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఉన్న కార్డుల్లో సభ్యుల చేర్పు, తీసేయడం అనేది సివిల్ సప్లై అధికారులు చేస్తున్నారు. మీ సేవలో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఆ కాగితాలను సివిల్ సప్లై కార్యాలయంలో అందజేయాలి.

శిక్షణ ఇచ్చి సర్వే బాధ్యతలు అప్పగిస్తాం

జీహెచ్ఎంసీలో ఉన్న ఆర్‌పీల ద్వారా సర్వే చేయించడానికి తగిన సిబ్బంది అవసరం ఉందని సంబంధిత డిప్యూటీ కమిషనర్లకు నివేదించాం. రెండు, మూడు రోజుల్లో శిక్షణ ఇచ్చి ఇంటింటి సర్వే ప్రారంభిస్తాం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఫుడ్ సెక్యూరిటీ కార్డులు మంజూరు చేస్తాం. దళారులను నమ్మి మోసపోవద్దు. ఎటువంటి సందేహం ఉన్నా బాలానగర్ ఫిరోజిగూడలోని సివిల్ సప్లై కార్యాలయంలో సంప్రదించి అనుమానాలను నివృత్తి చేసుకోవచ్చు.

- కల్యాణ్, ఏసీఎస్‌వో బాలానగర్ సర్కిల్


ఫెన్సింగ్ పనులను అడ్డుకున్న వారితో మాట్లాడుతున్న పోలీసులు

ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ .. పనులను అడ్డుకున్న స్థానికులు

పేట్‌బషీరాబాద్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు వెళ్లిన హెచ్ఎండీఏ అధికారులను కొందరు కోర్టులో కేసు ఉంది, ఈ భూమికి ఎలా ఫెన్సింగ్ వేస్తారంటూ అడ్డుకున్న ఘటన పేట్‌బషీరాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. అధికారులు డయల్ 100కు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. పనులను అడ్డుకున్న వారిని మీకు ఏదైనా సమస్య ఉంటే సీఐని కలవాలంటూ పోలీసు స్టేషన్‌కు పంపించారు. వివరాలలోకి వెళ్తే... పేట్‌బషీరాబాద్ సర్వే నెంబర్ 25/1లోని 38 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని గతంలోనే కుత్బుల్లాపూర్ మండల రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఆ స్థలంలో కొన్ని నిర్మాణాలు, ఆలయాలు వెలిశాయి. దీంతో గురువారం హెచ్ఎండీఏ అధికారులు మిగతా భూమినైనా కాపాడుకోవాలనే ఉద్దేశంతో జేసీబీ ఆ భూమిని చదును చేసి ఫెన్సింగ్ వేయాలని భావించారు. సర్వీసు రోడ్డు పక్కనే ఫెన్సింగ్ వేసేందుకు ప్రొక్లెయినర్‌తో భూమిని చదును చేస్తుండగా స్థానికులు అఫ్రోజ్, ఎండీ ఖైసర్ అలీ, క్యాసిన్ పాషా, రాజేష్‌లు ఇది మా తాత, ముత్తాతల భూమి అని, ఈ భూమిపై కేసు కూడా ఉందని పనులను అడ్డుకున్నారు. దీంతో అధికారులు డయిల్ 100కు డయిల్ ద్వారా పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలానికి చేరుకొని ఇరువురినీ శాంతింప చేశారు. ఈ విషయంపై హెచ్ఎండీఏ అధికారిని దివ్యను వివరణ కోరగా.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసే పనులు చేపట్టామన్నారు. మొత్తం భూమిలో 8 ఎకరాల, 2 వేల గజాల స్థలానికి సంబంధించి కోర్టులో కేసు ఉందని, మిగతా భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసేందుకు వచ్చామన్నారు.


ఎమ్మెల్యేతో బంగారు మైసమ్మ ఆలయ నూతన కమిటీ సభ్యులు

మైసమ్మ ఆలయ కమిటీకి ఎమ్మెల్యే శుభాకాంక్షలు

కుత్బుల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి) : దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేటలోని బంగారు మైసమ్మ ఆలయ నూతన కమిటీ సభ్యులు గురువారం ఎమ్మెల్యే వివేకానంద్‌ను చింతల్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందజేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, మురళి యాదవ్, నాగరాజు యాదవ్, ధర్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


జనహిత పాదయాత్రకు వెళ్తున్న కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

పరిగికి తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

దుండిగల్/కుత్బుల్లాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గం నుంచి వర్ధన్నపేట వరకు చేపట్టిన జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఆ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లాయి. నియోజకవర్గ ఇన్ చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డిలతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పరిగికి వెళ్లారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు జాకీర్, అవిజ జేమ్స్‌తదితరులు పాల్గొన్నారు.



పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గురువారం చేపట్టిన జనహిత పాదయాత్రలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహార ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌లతో పాటు పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్.
జీడిమెట్ల, జూలై 31 (ఆంధ్రజ్యోతి) :

మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ తనిఖీ



జీహెచ్‌ఎంసీ అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్‌వీ కర్ణన్

హైదరాబాద్ సిటీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి జోన్‌లోని వివిధ ప్రాంతాల్లో వర్షాకాల పారిశుధ్య ప్రత్యేక కార్యక్రమాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట కావూరిహిల్స్‌లో తనిఖీ చేపట్టి కార్మికులతో మాట్లాడారు. కాలనీల్లో పరిశుభ్రత పనులు పటిష్ఠంగా చేపట్టాలని సూచించారు. అనంతరం పటాన్‌చెరును సందర్శించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బోర్కడే హేమంత్ సహదేవ్‌రావు, డిప్యూటీ కమిషనర్, అధికారులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా సవరణ ప్రక్రియకు సహకరించండి

● శేరిలింగంపల్లి ఈవో ప్రశాంతి



సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు

గచ్చిబౌలి, జూలై 31(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లిలో ఓటర్ జాబితా సవరణ ప్రక్రియకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని శేరిలింగంపల్లి ఈవో ప్రశాంతి కోరారు. గురువారం తన ఛాంబర్‌లో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆయా రాజకీయ పార్టీలు ప్రతిబూత్ పరిధిలో పనిచేసేందుకు సభ్యుల్ని కేటాయించాలని సూచించారు. కొత్త ఓటర్ జాబితా తయారీలో తమ సిబ్బంది నిమగ్నమయ్యారని, మృతిచెందిన వారి తొలగింపు, కొత్తవారి చేర్పులు, తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో మరిన్ని బూత్‌లు పెరిగే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోండి



అధికారులతో కలిసి పాదయాత్ర చేస్తున్న కార్పొరేటర్ శ్రీకాంత్, తదితరులు

శేరిలింగంపల్లి, జూలై 31(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సూచించారు. వర్షాకాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎఫ్సీఐ, వీడియో కాలనీలలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, పలు శాఖల అధికారులతో కలిసి కార్పొరేటర్ గురువారం పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా స్థానికుల ద్వారా సమస్యలు తెలుసుకుని, వాటిని అధికారులతో కలిసి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి చిన్న చిన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఎఫ్సీఐ, వీడియో కాలనీలలో మౌలిక సదుపాయలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. డ్రైనేజీ, మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు టౌన్ ప్లానింగ్ ఏసీపీ నాగిరెడ్డి, డీఈ దుర్గాప్రసాద్, శానిటేషన్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఎంటమాలజీ ఏఈ చిన్న రమావత్, తదితరులు పాల్గొన్నారు.

చెరువుల సుందరీకరణ పేరుతో కబ్జాలు

● బీజేపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్

గచ్చిబౌలి, జూలై 31(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో చెరువుల సుందరీకరణ పేరుతో కబ్జాలు జోరుగా సాగుతున్నాయని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్ ఆరోపించారు. ఏళ్ల తరబడి సుందరీకరణ పనులు చేస్తుండటంతో కబ్జాదారులకు వరంగా మారిందని అన్నారు. గురువారం మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. దశాబ్దకాలంగా మండలంలోని గంగారం పెద్దచెరువు, పటేల్‌చెరువును పూర్తిగా ఎండబెడుతున్నారని, దీంతో పరిసర కాలనీల్లో బోర్లలో నీరు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా నల్లగండ్ల చెరువును కూడా సుందీకరించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని, ఈ చెరువులో భూమి కోల్పోతున్న రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు



శ్రీశైలంలో గదుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి, జూలై 31 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం మల్లికార్జునస్వామిని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ గురువారం దర్శించుకున్నారు. స్వామివారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీశైలంలో నూతనంగా నిర్మించిన వెలమల గదుల ప్రారంభోత్సవంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు కిట్లు పంపిణీ

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 31 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వాహణ ఎంత ముఖ్యమో మీ ఆరోగ్యానికి కూడా అంతే ప్రాధాన్యమివ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేటర్ పగడాల శిరీష అన్నారు. జీహెచ్‌ఎంసీ సరఫరా చేసిన వ్యక్తిగత రక్షణ పరికరాల కిట్లను గురువారం బాలాజీనగర్ వార్డు కార్యాలయంలో పారిశుధ్య కార్మికులకు కార్పొరేటర్ పంపిణీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. కార్మికులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని కార్మికులకు కార్పొరేటర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఏలు నీలం చిరంజీవి, నిజాంపేట్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ల్యాబ్ టెక్నీషియన్ మృతి

మియాపూర్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోపాల్‌నగర్‌లో గురువారం రాత్రి చోటుచేసుకుంది. నగరంలోని క్యాలిసియం హాస్పిటల్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న డీఎన్ రాజు (24) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. గోపాల్‌నగర్‌లో ఓ స్కూల్ బస్సు ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని గాంధీ మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మియాపూర్ పోలీసులు తెలిపారు.

నిత్యం ట్రాఫిక్ జామ్



● ఆర్‌యూబీ వద్ద వాహనదారుల అవస్థలు
● అందుబాటులో లేని ప్రత్యామ్నాయ మార్గాలు

చందానగర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): వాహనాల రద్దీతో 50 మీటర్ల దూరం దాటేందుకు 10-20 నిమిషాల సమయం పడుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలూ సరిగా లేకపోవడంతో వాహనదారులు నిత్యం ట్రాఫిక్ జాంతో నరకం చూస్తున్నారు. ఇది ఎక్కడో కాదు శేరిలింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి ప్రతిరోజూ వాహనదారుల పరిస్థితి.

● లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి (ఆర్‌యూబీ) వద్ద నిత్యం ట్రాఫిక్ జామ్ అవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. హుడాకాలనీ నుంచి గచ్చిబౌలి వెళ్లేవారు, చందానగర్ నుంచి గచ్చిబౌలి వెళ్లేవారు, లింగంపల్లి బీహెచ్‌ఈఎల్ నుంచి గచ్చిబౌలికి వెళ్లేవారు లింగంపల్లి అండర్ బ్రిడ్జి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఈ మూడు మార్గాల నుంచి వచ్చే వాహనాలు లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కలుస్తాయి. దీంతో ఇక్కడ వాహనాల రద్దీ పెరుగుతోంది. గుల్‌మోహన్ చౌరస్తా నుంచి లింగంపల్లి, చందానగర్, హుడాకాలనీ వైపు వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. పాపిరెడ్డికాలనీ వైపు వెళ్లే వాహనాలు బ్రిడ్జి వద్ద రోడ్డును దాటిపోవాల్సి ఉంటుంది. అయితే, బ్రిడ్జి నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనాలకు పాపిరెడ్డికాలనీ వైపు వెళ్లే వాహనాలు అడ్డురావడంతో తీవ్ర ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఉదయం సాయంత్రం సమయాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉంటుంది.

ప్రత్యామ్నాయ మార్గాలు సరిగా లేక..


గంగారం, హుడాకాలనీ నుంచి వచ్చే వాహనాలను చందానగర్ ఎంఎంటీఎస్ రైల్వేస్టేషన్ వద్ద ఉన్న అండర్ బ్రిడ్జి వైపు మళ్లిస్తే కొంతవరకు సమస్య తగ్గుతుంది. చిన్నపాటి వర్షం వచ్చినా వరదనీరు నిలువడంతో ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోతాయి. ఈ బ్రిడ్జి కింద నీరు నిలువకుండా చర్యలు తీసుకుంటే కొంత సమస్య తగ్గుతుంది.

● ఆర్టీసీకాలనీ సమీపంలో, చందానగర్ రైల్వేస్టేషన్ ఆర్టీసీకాలనీ వైపు మరో చిన్న అండర్ బ్రిడ్జి ఉంది. అందులోంచి ద్విచక్రవాహనాల రాకపోకలు కష్టంగా సాగుతున్నాయి. ఈ మార్గంలో బ్రిడ్జి వద్ద రోడ్డు గుంతలుగా ఉండడంతో ద్విచక్రవాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేస్తే ద్విచక్రవాహనాలు నేరుగా శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం చౌరస్తా వరకు సాఫీగా వెళ్తాయి.

● బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి నల్లగండ్ల పై వంతెన వైపు వాహనాలను మళ్లించేందుకు వాహనదారులకు అవగాహన కల్పిస్తే సగం ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది.

● గుల్‌మెహర్ చౌరస్తా నుంచి లింగంపల్లి, చందానగర్, గంగారం, హుడాకాలనీల వైపు వెళ్లే వాహనాలను నల్లగండ్ల పై వంతెన నుంచి వెళ్లే విధంగా వాహనదారులు సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తే సమస్యను పరిష్కరించవచ్చు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని వాహనదారులు కోరుతున్నారు.

లింగంపల్లి ఆర్‌యూబీ వద్ద తరుచూ..



లింగంపల్లి ఆర్‌యూబీ వద్ద తరుచూ ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలు సక్రమంగా ఉంటే ఆ మార్గాల ద్వారా వాహనాలు సాఫీగా వెళ్తే లింగంపల్లి అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ జాం సమస్య ఉండదు.

- తాడిబోయిన రామస్వామియాదవ్, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి

గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో..



చందానగర్ రైల్వేస్టేషన్ ఆర్టీసీకాలనీ నుంచి గచ్చిబౌలి వరకు వెళ్లే మార్గంలో కొంతదూరం మరమ్మతులు లేదా నూతన రోడ్డు వేయాలి. ఈ మార్గంలో వాహనాల రాకపోకలు కొనసాగితే లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద ట్రాఫిక్ సమస్య తగ్గే అవకాశం ఉంది.

- ఎ.వినయ్‌కుమార్, ఆరంభ టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



వరదనీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సూచించారు. మియాపూర్ డివిజన్ పరిధి గాయత్రి ఎన్‌క్లేవ్ నుంచి బొల్లారం చౌరస్తా మెయిన్‌రోడ్డు వరకు రూ. కోటీ 50లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న వరదనీటి కాలువ పనులను స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో కలిసి ఎమ్మెల్యే గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్వరలోనే వరద నీటి కాలువ నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ పనులు పూర్తి అయితే వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు

కాంగ్రెస్ సర్కారుకు సంపూర్ణ మద్దతు

● ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, విద్యావంతుల ఐక్యవేదిక



మాట్లాడుతున్న బీసీ జేఏసీ నాయకుడు సైదులు

పంజాగుట్ట, జూలై 31 (ఆంధ్రజ్యోతి): బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడమే లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషికి ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, విద్యావంతుల ఐక్య వేదిక నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీ జేఏసీ నాయకుడు, ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సైదులు, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, శ్రీనివాస్, బీసీ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణుడు మాట్లాడారు. జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆగస్టు 5, 6, 7 తేదీలలో జరగనున్న నిరసన కార్యక్రమాల్లో తాము సైతం పాల్గొంటామని వారు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్‌ను వెంటనే నెరవేర్చాలని వారు కోరారు. ఈ సమావేశంలో వేదిక నాయకులు హేమచంద్రుడు, రాములుముదిరాజ్, కోల జనార్దన్, మహేశ్వర్‌రావు, శివముదిరాజ్, మహేష్‌గౌడ్, ప్రశాంత్, నాగేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత చైతన్య యోజన పోటీ'

బంజారాహిల్స్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత చైతన్య యోజన పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ తెలిపారు. బంజారాహిల్స్‌లో గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ ప్రజా రాజకీయ వ్యవస్థగా భారత చైతన్య యోజన పార్టీ రూపాంతరం చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లక్ష్యాలను నాటి బీఆర్‌ఎస్, నేటి కాంగ్రెస్ మరిచాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కంటే అవినీతి చేయడంపై శ్రద్ధ పెట్టాయని ఆరోపించారు. బీసీలను అడ్డం పెట్టుకుని అన్ని పార్టీలు పబ్బం గడుపుతున్నాయని ఆయన ఆరోపించారు. బీసీల గురించి మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు లేదన్నారు. నిరుద్యోగులకు న్యాయం చేయడమే ప్రధాన ఏజెండాగా పని చేస్తామన్నారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కమిటీలు ఏర్పాటు చేయనున్నట్టు రామచంద్రయాదవ్ వెల్లడించారు.

లింగంపల్లి పీహెచ్‌సీలో అక్రమ పార్కింగ్

● రోజులతరబడి అక్కడే వాహనాలు
● ఆస్పత్రికి వచ్చేవారికి తప్పని తిప్పలు



పీహెచ్‌సీలో అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలు

గచ్చిబౌలి, జూలై 31(ఆంధ్రజ్యోతి): లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆవరణను స్థానికులు పార్కింగ్ స్థలంగా వాడుకుంటున్నారు. దీంతో ఆస్పత్రికి వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లింగంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆదర్శనగర్‌లో నివాసాల మధ్య ఉండడంతో కాలనీవాసులు ఆరోగ్య కేంద్రం ఆవరణలో రాత్రి, పగలు అనే తేడా లేకుండా తమ వాహనాలను పార్కు చేస్తున్నారు. దీంతో ఆస్పత్రికి వచ్చే వారి వాహనాలు పార్కింగ్ చేయడానికి స్థలం ఉండడం లేదు. కొంతమంది రోజులతరబడి వాహనాలు ఇక్కడే పార్క్ చేయడంతో పరిసరాలు శుభ్రం చేయడానికి కూడా వీలులేకుండా పోతుంది. దీనిపై ఎవరైన ప్రశ్నిస్తే దుర్భాషలాడతున్నారని ఆస్పత్రికి వచ్చేవారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ పార్కింగ్‌ను అరికట్టాలని రోగులు, ఆస్పత్రి సిబ్బంది కోరుతున్నారు.

త్వరలో కొత్త రేషన్‌కార్డులు

శేరిలింగంపల్లిలో కొనసాగుతున్న ఇంటింటి సర్వే



శేరిలింగంపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం

గచ్చిబౌలి, జూలై 31(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలంలో కొత్తరేషన్ కార్డులను ప్రభుత్వం త్వరలో జారీ చేయనుంది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికీ వెళ్లి సర్వే చేస్తున్నారు. అధికారులకు అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అర్హులను గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా సాగుతోంది. మండల పరిధిలోని కొండాపూర్, లింగంపల్లి, గచ్చిబౌలి, మియాపూర్, మాదాపూర్, చందానగర్ డివిజన్లలో ఈ సర్వే నిర్వహిస్తున్నారు. మండలంలోని డివిజన్లకు సంబంధించి మొత్తం 6,971దరఖాస్తులు పౌరసఫరాల శాఖ అధికారులకు అందినట్లు సమాచారం. మండల రెవెన్యూ సిబ్బంది దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి వారి స్థితిగతులు తెలుసుకుంటున్నారు.

పౌరసరఫరాల శాఖ వద్ద సరిపడా సిబ్బంది లేకపోవడంతో సర్వే చేసే బాధ్యతను శేరిలింగంపల్లి తహసీల్దార్‌కు అప్పగించారు. దీంతో రెవెన్యూ సిబ్బంది దరఖాస్తుల సర్వే ప్రక్రియ ప్రారంభించారు. నల్లగండ్ల ప్రాంతం, గచ్చిబౌలి, రాయదుర్గం, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, గోపన్‌పల్లి, చందానగర్, మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట, గంగారం తదితర ప్రాంతాల్లో రెవెన్యూ బృందాలు దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి సర్వే చేస్తున్నాయి.

అర్హులందరికీ రేషన్‌కార్డులు

మండలం పరిధిలో గతంలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తున్నాం. వీలైనంత త్వరగా ఈ సర్వే పూర్తిచేస్తాం. అర్హులందరికీ రేషన్‌కార్డులు అందజేస్తాం. కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తు చేసుకునే వారు మీ సేవ ద్వారా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసి ఆ తర్వాత పత్రాలను తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలి.

- పుల్లయ్య, అసిస్టెంట్ సివిల్‌సప్లై అధికారి

మొత్తం రేషన్‌కార్డులు	కొత్త దరఖాస్తులు	ఆమోదించిన దరఖాస్తులు	వివరాల సవరణ కోసం	సవరణ పూర్తియిన దరఖాస్తులు
57,162	6,971	405	12,940	10,678

అంబీర్ చెరువులో చెత్త వేసిన వారికి జరిమానా



అంబీర్ చెరువులో చెత్తవేసిన వారికి జరిమానా విధిస్తున్న శానిటేషన్ విభాగం అధికారులు

హైదర్‌నగర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): అంబీర్ చెరువులో చెత్త వేస్తున్న 10మందికి మొత్తం రూ.3,060 జరిమానా వేసినట్లు జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు తెలిపారు. ఇళ్లలో పోగైన చెత్తను కొందరు ఆఫీసులకు వెళ్తూ తీసుకొచ్చి అంబీర్ చెరువులో పడేస్తున్నారు. దీనికి చెక్ పెట్టేందుకు జీహెచ్‌ఎంసీ శానిటేషన్ అధికారులు గురువారం చెరువు వద్ద ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చెరువులో చెత్తవేస్తున్న వారిలో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున, మరో ఐదుగురికి ఒక్కొక్కరికి రూ.112 చొప్పున జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. దీంతో చెరువు సమీపంలోని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

కారులో వచ్చి.. చైన్ స్నాచింగ్



బాధితురాలు శ్యామల

హైదర్‌నగర్, జూలై 31(ఆంధ్రజ్యోతి): పాల ప్యాకెట్ కోసం షాప్‌కు వెళ్తున్న వృద్ధురాలిని అడ్రస్ అడుగుతున్నట్లు నటించి ఆమె మెడలోంచి చైన్ లాక్కెళ్లిన సంఘటన కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితురాలు, పోలీసులు, తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ కాలనీ ఫేజ్-3లో భువన విజయం గ్రౌండ్ సమీపంలోని ఎంఐజీ 664లో నివాసం ఉండే చిత శ్యామల గురువారం ఉదయం 6.30గంటలకు పాల ప్యాకెట్ తెచ్చేందుకు షాప్‌కు నడిచి వెళ్తుంది. వెనుక నుంచి కారులో వచ్చిన వ్యక్తులు ఆమెను అడ్రస్ అడుగగా తెలియదని చెప్పారు. ఓ వ్యక్తి కారుదిగి ఆమె వద్దకి వెళ్లి పేపర్ చూపిస్తూ అడ్రస్ అడిగినట్లు నటిస్తూ మెడలోని చైన్ లాక్కోబోయాడు. ఆమె ప్రతిఘటించడంతో చైన్‌లో కొంతభాగం ఆమె చెతిలో ఉండిపోగా మిగతా భాగాన్ని తీసుకుని దుండగుడు కారులో పరారయ్యాడు. బాధితురాలు వెంటనే కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి తన 5తులాల బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి లాక్కెళ్లాడని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దారి దోపిడీ కేసులో ఇద్దరి అరెస్ట్

బంజారాహిల్స్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): దారి దోపిడీకి పాల్పడిన ఇద్దరు దుండగులను ఫిలింనగర్ పోలీసులు అరెస్టు చేశారు. షేక్‌పేట వినోబానగర్‌లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ పండ్ల దుకాణం నిర్వహిస్తుంటాడు. ఈ నెల 28న రాత్రి 11.30గంటల ప్రాంతంలో షాపు మూసిన తర్వాత తన బంధువు బాలరాజుతో కలిసి భోజనం చేసేందుకు సమీపంలోని హోటల్‌కు వెళ్లాడు. డిన్నర్ ముగించుకుని అర్ధరాత్రి 12.30 ప్రాంతంలో ఇంటికి బయలుదేరారు. ద్వారకానగర్‌లో నడుచుకుంటూ వెళ్తుండగా వెనక నుంచి ఓ ఆటోవచ్చి ఆగింది. ఆటోలో ఉన్న ఇద్దరు వ్యక్తులు శ్రీనివాస్‌ను అటకాయించడంతో పాటు బలవంతంగా లోనికి లాగారు. శ్రీనివాస్‌తో వచ్చిన బాలరాజు అక్కడ నుంచి పారిపోయాడు. ఆటోలో కూర్చున్న వ్యక్తులు అతడి జేబులోంచి పర్సును లాక్కుని బయటకు తోసేశారు. పర్సులో రూ.6వేల నగదుతో పాటు ఏటీఎం, పాన్‌కార్డు, ఆధార్ కార్డు ఉన్నాయని బాధితుడు శ్రీనివాస్ ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజీ పరిశీలించి నిందితులు నగేష్‌రాథోడ్, రాథోడ్ వెంకటేష్‌లను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఆటోను స్వాధీనం చేసుకున్నారు.



నగర అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్‌మాన్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి, తదితరులు

ఆలయాన్ని దర్శించుకుంటే అక్రమ కేసులా ?

● పోలీసుల తీరును ఖండించిన బీజేపీ

బంజారాహిల్స్, జూలై 31 (ఆంధ్రజ్యోతి): కూల్చివేసిన ఆలయాన్ని దర్శించుకుంటే అక్రమ కేసులు బనాయించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీజేపీ, విశ్వహిందూపరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు ఆరోపించారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12 ఎమ్మెల్యే కాలనీలో పెద్దమ్మ దేవాలయం కూల్చివేతలో నిరసన వ్యక్తం చేసిన నాయకులపై క్రిమినల్ కేసులు పెట్టడాన్ని తప్పుపడుతూ నాయకులు నగర అడిషనల్ పోలీస్ కమిషనర్ విక్రమ్ సింగ్‌మాన్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆలయం కూల్చివేత అనంతరం అమ్మవారిని దర్శించుకునేందుకు బీజేపీ, వీహెచ్‌పీ, భజరంగ్‌దళ్ నాయకులు వెళ్లారని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఎవరూ వ్యవహరించలేదని, అయినా పోలీసులు కావాలని వారిపై కేసులు పెట్టారని ఆయన ఆరోపించారు. వెంటనే అక్రమ కేసులను ఎత్తేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరావు ఉన్నారు.